నవరత్నాలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు నేడు భారత దేశానికే ఆదర్శమవుతున్నాయని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 2వ వార్డులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పట్టణంలోని యూనియన్ బ్యాంక్ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కెర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు ఎమ్మెల్యే హాజరై నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో సరైన రోడ్లు లేవని, అలాగే మంచినీరు లేక ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కానీ నేడు వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే పట్టణంలో శుద్ధి చేసిన కృష్ణా నీటిని ప్రతి ఇంటి లోపల కుళాయిని ఏర్పాటు చేయడంతో మహిళలందరు తమ ఇంటి లోపలే మంచినీటిని పట్టుకుంటున్నారని తెలిపారు. అలాగే ప్రధాన రహదారి గుంతల మయంతో ఉండేది. కానీ నేడు మన ప్రభుత్వంలో సీసీ రోడ్లను నిర్మించడం జరిగింది. రాజకీయం అంటే సేవ చేయడం, తాము చేసిన సేవ వల్ల నేడు పేద ప్రజలు జీవనం సౌకర్యాలు పొందడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు ఎమ్మెల్యే వెళ్లాలని, ప్రతి ఇంటి సమస్యను పరిష్కరించాలని తమను ఆదేశించడం తాముంత ప్రతి ప్రాంతానికి వెళ్లి, ఇంటికి వెళ్లి వారి సమస్యను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుంటే ఎంతో గర్వంగా ఉందన్నారు. టీడీపీ హయాంలో వాగ్దానాలు తప్పా పనులు మాత్రం చేపట్టకపోవడంతో నేడు టీడీపీ నాయకులు గ్రామాల్లో, వీధుల్లో తిరిగే పరిస్థితిలో లేరు. ప్రజలే టీడీపీ నాయకులపై మండిపడుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలియజేశారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం పట్టణ ఆరోగ్య కేంద్రాలను పట్టణంలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్య, వైద్యం, అందించడంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజీ లేకుండా అభివృద్ధి చేపడుతుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలోనే పిడుగురాళ్ల పట్టణానికి కావాల్సిన ట్రాఫిక్ సమస్యను ఇప్పటికే కొంత మేరా పరిష్కరించడం జరిగిందని, త్వరలోనే బైపాస్ రోడ్డును పూర్తి చేసి శాశ్వత ట్రాఫిక్ పరిష్కారం చేపడుతున్నామన్నారు. జానపాడు రోడ్డులో రైల్వే బ్రిడ్జికి కూడా శంకుస్థాపన చేయబోతున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ సంక్షేమ పథకాలతోపాటు ప్రాంతాల అభివృద్ధిని కూడా రాజీ పడకుండా చేపట్టిందన్నారు. మన ప్రాంతంలో సుమారు 500 కోట్లతో వైద్యశాల, వైద్యకళాశాలను నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్లు షేక్ జైలాబ్దీన్, కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు కొక్కెర శ్రీనివాసరావు, షేక్ సైదావలి, ఎస్‌కే సైదావలి, షేక్ అబ్దుల్లా, మదాల కిరణ్‌కుమార్, అఖిల్ శారద, అన్నెం లక్ష్మవతి, ఉస్మం ఆంజనేయులు, నంద్యాల అంజనేయులు, పోలు శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం అప్పిరెడ్డి, కుక్కమూడి సుందరరావు, కత్తెరపు వాసుదేవరెడ్డి, నేలటూరి బాలస్వామి, జూలకంటి శ్రీనివాసరావు, గన్నె నాగేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆతుకూరి శ్రీధర్, కోడూరి ప్రసాదరావు, పాశం వెంకటేశ్వరరెడ్డి(చిన్నోడు), వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందుర్తి గురవాచారి, కరలపాడు మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తార్ సీతారామిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, కాంట్రగుంట కన్నయ్య, పోలు తిమ్మారెడ్డి, చింతా సుబ్బారెడ్డి, ఉస్మం శ్రీనివాసరావు, మస్తాన్, సంపత్ ప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు



టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో ప్రభుత్వ విప్ పిన్నెల్లి

వెల్దుర్తి: సీఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. మండలంలోని శ్రీరాంపురం తండాకు చెందిన సర్పంచ్ దేరంగుల యేగయ్య, మాజీ సర్పంచ్‌లు హనుమాన్ నాయక్, లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో తండాకు చెందిన బాల సైదానాయక్, భానునాయక్, చిన్నా నాయక్, లక్ష్మానాయక్, హనుమానాయక్, శివా నాయక్, బాలునాయక్, రాంబానాయక్, వెంకటేశ్వర్లు నాయక్, శ్రీను నాయక్‌లతో పాటు మరో 8 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి పిన్నెల్లి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ గిరిజనుల పట్ల ఎంతో అభిమానంతో ఉన్నారన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా భూములను పంపిణీ చేసి వారి కుటుంబాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నవరత్నాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబాల్లో సంతోషాలు నింపారన్నారు. జగన్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరికలు జరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలా సహకారిస్తానన్నారు. వైఎస్ జగన్‌కు అందరం మద్దతుగా నిలిచి ఆయనను ముఖ్యమంత్రి చేసేంత వరకు పైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కేశిరెడ్డి పిచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, కొట్ట పాపిరెడ్డి, పులుసు నారాయణరెడ్డి, చింతా ఆదినారాయణ, కుర్రి పూర్ణచంద్రారెడ్డి, తోట ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు సహకరించినప్పుడే భూ రీసర్వే వేగవంతం

తహసీల్దార్ పుల్లారావు



రైతులకు పొలం హద్దులను వివరిస్తున్న తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు, రెవెన్యూ అధికారులు

పశ్చపాడు(రెంటచింతల): ఎన్నో దశాబ్దాల నుంచి నెలకున్న భూ వివాదాలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూరీ సర్వేకు వచ్చిన సర్వే బృందాలకు రైతులు సహకరించినప్పుడే సర్వే వేగవంతం అవుతుందని తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు అన్నారు. బుధవారం మండలంలోని పశ్చపాడు గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే భూములను పరిశీలించి మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 100 సంవత్సరాల అనంతరం ఈ సమగ్ర భూ రీసర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. భూ రీసర్వే చేసే బృందాలకు సభ్యులైన గ్రామ వీఆర్‌ఓలకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ సర్వేయర్లకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. భూ వివాదాలను పరిష్కరించడమే లక్ష్యంగా ఓఆర్‌ఎం మ్యాప్ ఆధారంగా చేపట్టిన ఈ భూ రీసర్వేను సకాలంలో పూర్తి చేయాలన్నారు. మూడు దశల్లో పూర్తి చేసేందుకు రెవెన్యూ చేపట్టిన ఈ సర్వే ప్రక్రియలో మండలం డ్రోన్స్, ఓఆర్‌ఐ పరికరాలు, రోవర్లు, సర్వే రాళ్లు సమకూర్చుకుని నాలుగు కీలక పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతులు వారివారి భూముల వద్దకు వెళ్లి రీ సర్వే బృందాలకు వారి భూముల సరిహద్దు రాళ్లను చూపించి సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ తోట సుదాకర్, గ్రామ వీఆర్‌ఓలు పల్లా రామకృష్ణ, కె.బాలయ్య, టి. లింగయ్య, రేఖా ప్రియదర్శిని, నాసరయ్య, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే మంచి గుర్తింపు



బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ రాజగోపాల్‌ను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

మాచవరం: వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తోందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న వై.రాజగోపాల్‌కు సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్లుగా మండల ప్రజలకు రాజగోపాల్ అందించిన సేవలను ప్రశంసించారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన్ని శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఎంపీడీఓ రాజగోపాల్ మాట్లాడుతూ మండల ప్రజా ప్రతినిధులు, ప్రజల సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివాయాదవ్, మండల కన్వీనర్ సింగరయ్య, కో–ఆప్షన్ మెంబర్ జానీ, మండల నాయకులు షైదా, సర్పంచులు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లాభక్షు, పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల పూజ



మాచర్ల రూరల్: ప్రజలంతా సుఖశాంతులతో రైతన్నలు పాడి పంటలతో సమృద్ధిగా పంటలు పండాలని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపే శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు అన్నారు. బుధవారం మండలంలోని కంభంపాడు గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల కార్యక్రమంలో ప్రత్యేక పూజ నిర్వహించి వారు మాట్లాడారు. గ్రామ దేవతల పూజలు గ్రామ ఐక్యంతో పాటు శాంతి సౌభాగ్యాలకు నెలవుగా ఉంటాయని, తొగట వీర క్షత్రియుల క్రమం తప్పకుండా చౌడేశ్వరి అమ్మవారికి ఐక్యతతో పూజలు నిర్వహించుకోవడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు బ్యాండు మేళాలతో, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, రెంటచింతల ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ సర్పంచ్ ఆరికట్ల చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పెమ్మసాని రాముడు, పాశ సత్యనారాయణ, శీలం నరసింహారావు, యల్లపు కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులను అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పిడుగురాళ్ల: పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో వైఎస్సార్ సీపీ లోకల్ యూత్ ఆధ్వర్యంలో ఫైనాల్ 175 క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా కొనసాగుతుంది. బుధవారం రోజు రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ జీవీఆర్ హస్టలర్స్ వారికి, మారుతీ లెవెన్స్ మధ్య జరిగింది. మొదటగా బ్యాటింగ్ చేసిన జీవీఆర్ హస్టలర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన మారుతీ లెవెన్స్ మారుతీ లెవెన్ 111 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. దీంతో జీవీఆర్ హస్టలర్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని అందరు క్రీడాస్ఫూర్తితో ముందుకు పోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ యూత్ నాయకులు పవన్‌రెడ్డి, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, కౌన్సిలర్లు అన్నెం పద్మావతి, అఖిల్ శారద, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాషువా, స్కాలర్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆవుల జనార్దన్, ప్రేమ్, ప్రేమ్‌రాజ్, వలీమ్, నిర్వాహకులు రత్నబాబు, దయాకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



విజయపురిసౌత్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్‌లో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్కు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఊరే మార్కు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏర్పడకపోవడం వల్ల మాదిగలకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా నాయకుడు మందకృష్ణ మాదిగ జలాంటి సమితి నిర్మించడం వల్ల మా హక్కులను మేము కాపాడుకుంటూ, సమాజంలో గౌరవంగా జీవిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వంకాయలపాటి రామదాసు, సిద్దాల దానియేలు, వంకాయలపాటి కోటయ్య, విక్రమ్ కిరణ్, గౌతమ్ పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం

శావల్యాపురం: మాతా శిశు మరణాల నియంత్రణకు గర్భిణులు పోషకాలు కలిగిన మంచి ఆహారాన్ని తీసుకోవాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సయ్యద్ ఇబ్రహీం అన్నారు. బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేత్ పాలు తాగిన శిశువులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని, వ్యాధులు బారిన పడకుండా ఉండటానికి చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, తదితర పోషకాలు కలిగినవన్నీ క్రమం తప్పకుండా గర్భిణులు తీసుకోవటం ద్వారా తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. ఈసదస్సులో సీహెచ్‌ఓ వెంకయ్య, సూపర్‌వైజరు ఏడుకొండలు, స్టాఫ్‌నర్సులు బాలికోటయ్య లక్ష్మీప్రసన్న, ప్రమీల, ఆరోగ్య కార్యకర్త ఇంకొల్లు నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శనీశ్వర ఆలయ వార్షికోత్సవం



హోమంలో పాల్గొన్న భక్తులు

వినుకొండ(నూజెండ్ల) : వినుకొండ రూరల్ మండలంలోని విఠంరాజుపల్లి సమీపంలో శ్రీ శ్యామల లక్ష్మీ సమేత శనీశ్వర స్వామి దేవస్థానంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సుప్రభాత సేవ, అభిషేకములు, గణపతిపూజ, లక్ష్మీగణపతి హోమం, మృత్యుంజయ రుద్ర హోమాలు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు పాల్గొనాలని జనసాటి పరమేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు కూరాకుల రామారావు, రేవెళ్ల శ్రీనివాసరావు, సాయికుమార్, ఆకోటిరెడ్డి, వరప్రసాద్, రాఘవరావు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో 12న వేలంపాట

వినుకొండ(నూజెండ్ల) : పట్టణంలోని కొండపైన వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి వారి తొలి ఏకాదశి తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకొని కొండపైన కొబ్బరిముక్కలు, కొబ్బరి చిప్పలు, ప్రసాదములు, వాటర్ బాటిల్స్, కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు ఈ నెల 12వ తేదీన వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహక అధికారి కె.హనుమంతరావు తెలిపారు. ఈ వేలంపాట్లో పాల్గొనే వారు ధరావత్తు చెల్లించాలని, ఈ వేలంపాట పట్టణంలోని శ్రీ ప్రసన్న రామలింగేశ్వర, కోదండ రామస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో ఈ నెల 12న ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారు ఈ నెల 29వ తేదీ తిరునాళ్ల రోజు మాత్రమే విక్రయించుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

ఏపీఎం బదిలీ

నాదెండ్ల: మండల వైఎస్సార్ క్రాంతిపథం (డీఆర్‌డీఏ) ఏపీఎం భరత్ బదిలీ అయ్యారు. నరసరావుపేట రూరల్ మండలం డీఆర్‌డీఏ ఏపీఎంగా చేరనున్నారు. గత నాలుగేళ్లుగా నాదెండ్ల మండలంలో ఆయన విధులు నిర్వహించారు. ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

వైభవంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవం



నకరికల్లు: మండలంలోని దేచవరం గ్రామంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఉదయం వైభవంగా జరిపించారు. వేదపండితుల నిర్ణయించిన ముహూర్తాన స్వామివారి బింబ, ఆలయశిఖరం, జీవధ్వజందండ ప్రతిష్ఠించారు. ఆలయం వద్ద ధ్వజస్తంభం ప్రతిష్టిస్తుండగా భక్తులు స్వామివారి నామస్మరణతో మారుమోగిపోయారు. ప్రతిష్ట అనంతరం లోకకల్యాణం, గ్రామ శ్రేయస్సు కోసం విశేష పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి విశేషపూజల్లో పాల్గొన్నారు. పలుగ్రామాల నుంచి తరలివచ్చిన విశ్వ ఆలయ కరులతో ఉన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భవనం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పేలాదిగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు



వలంటీర్లను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, ఎంపీడీఓ

గురజాల : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లు అని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో సచివాలయంలో వలంటీర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పారదర్శకంగా, కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటే అది కేవలం వలంటీర్ వ్యవస్థ కారణమన్నారు. వలంటీర్లు ప్రజలకు సేవ చేయడంలో వెనకడుగు వేయరన్నారు. అనంతరం దివ్యాంగుల మిలాలు అందుకున్న వలంటీర్లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు కాపూరి బాబు, సర్పంచ్ బత్తుల ప్రసాదరావు, పోటు వేణు, ఎంపీడీఓ ఆర్ ఫణికుమార్ నాయక్, కార్యదర్శి శివ కోటేశ్వరరావు తదితరులున్నారు.

హజ్ యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం

వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్



పిడుగురాళ్ల: పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లేవారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ. 80 వేల ఇస్తున్నారని, దీనిని హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలు అందరు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ గఫార్ అన్నారు. పట్టణంలో ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింసోదరులకు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్రకు ప్రభుత్వం సహాయం చేయడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. దీని ద్వారా ఎంతో మంది ముస్లిం సోదరుల కల నెరవేరుతుందని ఆయన తెలియజేశారు. 40 రోజుల పాటు సాగే ఈ యాత్రను ముగించుకుని రావాలని ఆయన దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే హజ్ యాత్రకు వెళ్లే వారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మరలా గెలుపొందాలని ప్రార్థించాలని, పేదల సంక్షేమాన్ని కోరే ప్రభుత్వం మరలా రావాలని ప్రార్థనలు చేయాలని ఆయన తెలియజేశారు.

వైభవంగా నరసింహస్వామి, రాజ్యలక్ష్మీదేవి విగ్రహాల ఊరేగింపు



స్వామి వారి ఊరేగింపులో ట్రాక్టర్ నడుపుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి

మాచర్ల రూరల్: పట్టణంలోని ఐస్‌గంగ్ ఆవరణలో వేంచేసియున్న శ్రీఅలివేలు మంగ పద్మావతి వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో నరసింహస్వామి, రాజ్యలక్ష్మీ దేవి, వీరాంజనేయ స్వామి, జయ, విజయుల నూతన విగ్రహాల మహోత్సవ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనం పై ఆయనే స్వయంగా రధసారధిగా వ్యవహరిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు పరుచూరి రామానుజనేయ చార్యులు, రామకృష్ణాచార్యులు, ఈఓ గిరిరాజు నరసింహాచారి, అభివృద్ధి కమిటీ సభ్యులు వీరాంజనేయరెడ్డి, మందారు మల్లికార్జునరావు, గట్టు కోటిరెడ్డి, నట్టువ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తీర్మానం లేకుండా ఎలా కడతారు

దేవాలయ కమిటీ చైర్మన్ గుండా సురేష్ బాబు

గురజాల : పట్టణంలో వేంచేసియున్న శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయం ముందు వినాయక విగ్రహానికి దేవాలయం కట్టుటకు ఆలయ కమిటీ తీర్మానం లేకుండా ఎలా కడతారని దేవాలయ కమిటీ చైర్మన్ గుండా సురేష్ బాబు అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడుతూ గతంలో దేవాలయం ముందు వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని అవగాహన లేమితో విగ్రహం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అమ్మవారికి బలిహరణ చేసే ప్రదేశం అని ఆక్కడ దేవాలయం కట్టడం మంచిది కాదని ఊరికి అరిష్టమని పెద్దలు అంటున్నారన్నారు. దేవాలయం ముందు మరొక దేవాలయం కట్టుట మంచి కాదని ఆగమతులు లేకుండా దేవాలయం నిర్మించవద్దన్నారు. ఆలయ పూజారి, ఈవోల సహకారంతో కట్టడం మంచిది కాదని ఉన్నతాధికారుల అనుమతులు కూడా తీసుకోవాలన్నారు. వెంటనే నిర్మాణం నిలుపుదల చేయాలని కోరుతూ రెవెన్యూ డివిజన్ అధికారి, తహసీల్దార్, మరియు దేవాదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

మాచవరం ఎంపీడీఓగా వరప్రసాద్



మాచవరం: మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా యు.వరప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తాడేపల్లి డీపీఓ ఆఫీస్ నుంచి ఈఓపీఆర్డీ గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఎంపీడీఓగా పనిచేసిన వై.రాజగోపాల్ పెదకూరపాడుకు బదిలీ అయ్యారు. ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్‌కు మండల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛాలను అందజేసి దుశ్శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటి, ప్రభుత్వ సేవలు సత్వరం ప్రజలకు అందేలా చూస్తానని, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జెడ్పీటీసీ శివాయాదవ్, మండల కన్వీనర్ సింగరయ్య, మండల నాయకులు షైదా , జానీ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

విజయపురిసౌత్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయపురిసౌత్‌లో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్కు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఊరే మార్కు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏర్పడకపోవడం వల్ల మాదిగలకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా నాయకుడు మందకృష్ణ మాదిగ జలాంటి సమితి నిర్మించడం వల్ల మా హక్కులను మేము కాపాడుకుంటూ, సమాజంలో గౌరవంగా జీవిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వంకాయలపాటి రామదాసు, సిద్దాల దానియేలు, వంకాయలపాటి కోటయ్య, విక్రమ్ కిరణ్, గౌతమ్ పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తేనే...

రొంపిచర్ల: సమాజంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జరిగితేనే వందశాతం అక్షరాస్యత సాధ్యమవుతుందని న్యాయవిజ్ఞాన సదస్సు ప్యానెల్ న్యాయవాదులు అన్నె ఏడుకొండలు, శ్రీరామినేని ప్రసాద్ పేర్కొన్నారు. నరసరావుపేట మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఓ.నాగేశ్వరావు ఆదేశాల మేరకు బుధవారం రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామ సచివాలయంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టంపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి పారాలీగల్ వలంటీర్ గోదా రమేష్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ప్యానెల్ న్యాయవాదులు మాట్లాడుతూ 14 ఏళ్ల వయస్సులోపు గల వారిని పనులకు పంపకూడదని వివరించారు. వారిని పనులకు పెట్టుకునే వివిధ సంస్థల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. గ్రామసర్పంచ్ కట్టా వెంకటరెడ్డి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో జగన్‌మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలలో బదిలీలు

నరసరావుపేట ఈస్ట్: పల్నాడుజిల్లా పరిధిలోని 28 భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ఐఈఆర్‌టీ ల బదిలీల ప్రక్రియ చేపడుతున్నట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.శామ్యూల్ బుధవారం తెలిపారు. భవిత సిబ్బంది తమ బదిలీ దరఖాస్తులను ఈనెల 8వతేదీ గురువారం సాయంత్రం 5 గంటలలోగా కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. దరఖాస్తులను 9వతేదీన పరిశీలించి 10వ తేదీన బదిలీ ఉత్తర్వులు అందజేస్తామని వివరించారు. ఆరోగ్యపరమైన సమస్యలతో బదిలీ కోరుకునే వారు తమ దరఖాస్తుతో పాటు ఆధార సర్టిఫికెట్లు సమర్పించాలని, లేని పక్షంలో తప్పనిసరిగా జత చేయాలని సూచించారు.